క్లుప్తంగా

మరమ్మతు పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతిగృహంలో యువ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మరమ్మతు పనులను శుక్రవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి యాదయ్య పరిశీలించారు. వసతి గ్రహంలో జరుగుతున్న పెయింటింగ్, మంచినీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట వార్డెన్ వేముల స్వప్న,పనుల సూపర్ వైజర్ రమేష్, సిబ్బంది లలిత, సత్తమ్మ ఉన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వలిగొండ : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోధ అన్నారు. శుక్రవారం మండలంలోని నాతాళ్లగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి ఉలిపె మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, అంగన్వాడీ టీచర్ పల్సం రామనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తాగుబోతులకు అడ్డాగా మారిందన్నారు. కార్యక్రమంలో సోమన సబిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, చింతల మల్లేశం, పెంటయ్య, వెంకట్ రెడ్డి, వెంకటేశం, చిక్క నర్సయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

సంస్థాన్ నారాయణపురం: గ్రామాలభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండలంలోని కోతులాపురం గ్రామంలో శుక్రవారం మండల పరిషత్ నిధులు రూ.2.25లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, సత్యం, కవిత, విద్యాసాగర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శుక్రవారం రూ.45లక్షల హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల మాధవరెడ్డి, గరిసె జంగయ్య, పెద్దిరెడ్డి యాదగిరి, ఎదునోజు రాము, శంకరయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామంలో శుక్రవారం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి మనెమ్మ, తుమ్మల కవిత, పాండాల వెంకటేష్, జూపల్లి మౌనిక, ఎలిమినేటి రామకృష్ణారెడ్డి, వేణు, మహేష్, ఎల్లమ్మ, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



లాజిస్టిక్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ వెంకటమ్మ

చౌటుప్పల్ : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ లక్ష్యమని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ అన్నారు. పట్టణ కేంద్రంలోని బస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆమె సందర్శించారు. బస్‌స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్ పాయింట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఈ శ్యామ్‌కుమార్, డీఎంఈపీ యాదయ్య, నందగిరి శివశంకర్, రామచంద్రం, ఎండీ.ఫిరోజ్, రసూల్ పాల్గొన్నారు.

రమణేశ్వరంలో మహా శివరాత్రి ఉత్సవాలు

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో శుక్రవారం రమణానంద మహర్షి ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా రమణేశ్వరంలో 77 శివలింగాలు, 50 దేవతా మూర్తుల ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు.

వైస్ చైర్మన్‌గా ముత్యాలు

తుర్కపల్లి: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కొండ్ర ముత్యాలను పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నిలిచిన సుందరీకరణ!

- నాగులకుంట అభివృద్ధికి అడ్డంకులు
- మినీ ట్యాంకుబండ్‌గా తీర్చిదిద్దాలని మున్సిపాలిటీ నిర్ణయం
- రూ.1.19కోట్లు కేటాయించిన 'దివీస్'
- ఏడాది క్రితం ప్రారంభమైన పనులు
- రాజకీయ కారణాలతో పనులకు బ్రేక్



నాగులకుంట



గతేడాది కట్ట వెంట చేపట్టిన రోడ్డు పనులు

చౌటుప్పల్ : పట్టణంలోని నాగులకుంట సుందరీకరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మున్సిపల్ కేంద్రంలోని 322 సర్వే నంబరులో 11.32 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అటవీశాఖ కార్యాలయాలతో పాటు నాగులకుంట ఉంది. జాతీయ రహదారికి సమీపంలో తంగడపల్లి రోడ్డు వెంట ఉన్న ఈ నాగులకుంట నిత్యం నీటితో కళకళలాడుతోంది. గతంలో నీటి కరువు వచ్చినప్పుడు ఈ కుంటనే స్థానిక ప్రజలకు నీటిని అందించేది. కాగా ఈ కుంట గత కొంత కాలంగా దుర్గంధంగా మారింది. సరైన కాలువల వ్యవస్థ లేకపోవడంతో ఎగువ వైపు నుంచి వస్తున్న మురుగునీరు నేరుగా వచ్చి నాగులకుంటలో చేరుతోంది. అదే విధంగా స్థానికంగా ఉన్న కొంత మంది వ్యాపారులు చెత్తతోపాటు కోళ్లు, మేకల వ్యర్థాలను సైతం ఇందులో వేస్తున్నారు. దీంతో కుంటలోని నీరంతా దుర్గంధంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది.

మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాలని..

పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పట్టణానికి నడిబొడ్డున ఉన్న ఈ కుంటను మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాలని మున్సిపల్ పాలకవర్గం నిర్ణయించింది. ఇందుకు దివీస్ పరిశ్రమ 2021లో సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. కోటి 19లక్షల 30వేలు కేటాయించింది. కాగా 2022 జనవరి నెలలో కుంట సుందరీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ముందుగా నిల్వ ఉన్న నీటిని బయటకు తోడే పనులు చేపట్టారు. ఆ క్రమంలోనే కట్ట పనులు సైతం మొదలు పెట్టారు. నాగులకుంటలో ఉన్న నిల్వ జలాలు రోజుల తరబడి ప్రయత్నాలు చేసినా పూర్తి స్థాయిలో ఖాళీ కాలేదు. అదే సమయంలో వర్షాకాలం రావడంతో పనులకు తాత్కాలింగా బ్రేకులు పడ్డాయి. తిరిగి ప్రారంభిస్తారని అందరూ భావించినప్పటికీ ఇంత వరకు పనులు మాత్రం తిరిగి మొదలవ్వలేదు.

రాజకీయ కారణాలతో..

నాగులకుంట సుందరీకరణ పలు రాజకీయ కారణాలతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అధికార పార్టీ నాయకులు రెండు వర్గాలుగా మారి ఓ వర్గం సుందరీకరణ చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని అంటుండగా.. మరో వర్గం మాత్రం నాగులకుంటలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎత్తుకు పైఎత్తులు వేసే క్రమంలో సుందరీకరణ పనులకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయని తిరి సుందరీకరణ జరుగుతాయా లేదా అని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

కుంటను సుందరీకరించాలి



నాగులకుంట ప్రస్తుతం దుర్గంధంగా మారింది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరంతా కుంటలోకి చేరుతుంది. నాగులకుంటను సుందరీకరిస్తే దుర్గంధం నుంచి విముక్తి లభించడంతో పాటు పట్టణానికి అందం వస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి త్వరితగతి పనులు పూర్తి చేయాలి.

– మద్రి నర్మద, స్థానికురాలు

కౌన్సిల్‌లో లేవనెత్తుతాం



నాగులకుంట సుందరీకరణ పనులు గతేడాది క్రితం ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం పనులు నిలిచిపోయాయి. ఎందుకనేది తెలియట్లేదు. ఈ విషయాన్ని కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తుతాం. పనులు నిలిచిపోయిన అంశంపై సుందరీకరణకు నిధులు ఇచ్చిన దివీస్ పరిశ్రమ యాజమాన్యాన్ని సైతం కలుస్తాం.

– సందగళ్ల విజయసతీష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం



పట్టణం నడిబొడ్డున ఉన్న నాగులకుంట సుందరీకరణ అంశం ఇటీవలే మా దృష్టికి వచ్చింది. పనులు ప్రారంభమై నిలిచిపోయిన విషయం తెలిసింది. త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేస్తాం.

– భాస్కర్ రెడ్డి, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న బీర్ల అయిలయ్య

గుండాల : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని టీపీసీసీ కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రను శుక్రవారం మండలంలోని మరిపడిగ, గంగాపురం, బండకొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పేరుతో రైతులను దగా చేసిన కేసీఆర్ పాలనకు చరమ గీతం పాడాలని బంగారు తెలంగాణ పేరు చెప్పి సబ్బండ వర్గాలను మోసం చేశారన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఎక్కడ అమలు చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ అండెం సంజీవ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఎ.రాంరెడ్డి, కొర్న నరేష్, లింగాల భిక్షం, యాదలక్ష్మి, నాయకులు వెల్లంకి సోమనర్సింహ్మారెడ్డి, ద్యాప కృష్ణారెడ్డి, యాదగిరి, చంద్రగిరి రాజు, కిష్టయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు సువర్ణ, అయిలయ్య, నారాయణ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకుల అరెస్ట్

భువనగిరి : ఆటోరంగ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకుల అరెస్టులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్టయిన వారిలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, బండి రమేష్, ఎండీ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓగా మనోజ్, ఎంఈఓగా సుస్మిత, హెచ్ఎంగా సాయి, పీఈటీగా రాకేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదాసు కవితాయాదయ్య, ప్రధానోపాధ్యాయుడు కంచి రవికుమార్, ఉపాధ్యాయులు క్రిష్టయ్య, వనజాత, ఉమ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు



మోత్కూరు : మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మోత్కూరు : బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో భాగంగా శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, హైస్కూల్ చౌరస్తాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దళితుడిని సీఎం చేస్తానని ఇచ్చిన హామీని మరిపించడానికే దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టి దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నియోజకవర్గంలో ల్యాండ్, ఇసుక మాఫియాలకు మారుపేరుగా మారాడని ఆరోపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాల పేరు మార్చి తన సొంత పథకాలుగా కేసీఆర్ పెట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రాల వద్ద పార్టీ జెండాలను ఎగురవేశారు. నాయకుడు కొంతం నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బయ్యాని చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ కాప రవి, మాజీ జెడ్పీటీసీ పూలమ్మ, గౌరు శ్రీనివాస్, చొల్లేటి నరేష్, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, సతీష్, మోహన్, నర్సిరెడ్డి, యాదగిరి, జినుకల మల్లయ్య, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

గుండాల : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేసీఆర్ కుటుంబ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వస్తాకొండూర్, బండకొత్తపల్లి గ్రామాల్లో ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, శ్రీను, రాజు, రమేష్, సర్పంచ్ రావుల మల్లేష్, చంద్రశేఖర్, దివాకర్‌రెడ్డి, రుద్రయ్య, నర్సింహ, యాదిరెడ్డి, మధుకర్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కేంద్రం అనేక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల గణేశ్, గంజి బస్వలింగం, రచ్చ సత్యనారాయణ, తండ రమేశ్, మైసగోని వెంకటేశం, సుశీల, శేఖర్, ప్రభాకర్, వెంకటేశం, నరేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో తాడూరు పద్మజాలక్ష్మారెడ్డిల సహకారంతో నిర్మించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ఇందులో భాగంగా ఉదయం ధ్యాన దివాసం, పుష్ప దివాసం, ఫల దివాసం, శయ్యా దివాసం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. శనివారం ఉదయం జరగనున్న పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి, నల్లగొండ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డిలు పాల్గొంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కనులపండువగా సదాశివస్వామి కల్యాణం



కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత సదాశివస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. దేవగిరి సంతోషాచార్యుల అర్చక బృందం ఎదుర్కోళ్ల కార్యక్రమం అనంతరం స్వామి కల్యాణాన్ని జరిపించారు. ఉదయం అర్చకులు మామిళ్లపల్లి నటరాజు, విద్యాసాగరశర్మ, మఠం శశిధర్ ఆధ్వర్యంలో వేద స్వస్తి, గోపూజ, గణపతి, పుణాహవాచనం, పంచామృత పూర్వక రుద్రాభిషేకం, లక్ష్మీగణపతి, నవగ్రహ, రుద్రహావనము పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం రూ. 2.50కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, సుధీర్‌బాబు, సాయి, రామిని రమేష్, దయాకర్, జాడ సంతోష్, ఆముద లక్ష్మన్, బొడ్డు అల్లయ్య, శివ, రఘు, రాధిక, ఉపేందర్, సూర్యనారాయణ, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు

భువనగిరి : అంధత్వ నివారణ కోసమే కంటివెలుగు అని జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కాంచన, పర్యవేక్షకుడు నవీన్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఉమా, శోభ, ఆశ కార్యకర్తలు జ్యోతి, పద్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడమంచి సంద్యాస్వామి, ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విన్‌కుమార్, క్యాంప్ ఆఫీసర్ చందఅశ్విని, చెరుపల్లి మల్లేశం పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం శుక్రవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్లు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు బాబు నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఉపసర్పంచ్ ధనావత్ పాండు, మెడికల్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 5వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి యాదగిరి, డాక్టర్ ఉమారాణి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల బలరాం, రావుల శ్రీను, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ చంద్రం, లక్ష్మణ్, అనురాధ, స్వరూప, వజ్రమ్మ, సువర్ణ, నర్సమ్మ, కళమ్మ పాల్గొన్నారు.

యాదాద్రిలో ప్రముఖుల పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఐపీఎస్ అధికారి డీ.వీ శ్రీనివాస్‌రావులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్యులు వీరికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం వీరికి ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

రోడ్డు దుస్థితిపై నిరసన



వలిగొండ- సుంకిశాల రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

వలిగొండ : మండలకేంద్రం నుంచి సుంకిశాల మీదుగా పులిగిల్లకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో వలిగొండ – సుంకిశాల రోడ్డుపై రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో తుమ్మల యుగేంధర్ రెడ్డి, రవి, పల్సం సతీశ్, వెంకన్న, సాయి, సుధాకర్, మైసోళ్ల ప్రవీణ్, శనిగారపు పాండు పాల్గొన్నారు.

ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఏకలవ్య విగ్రహ ఏర్పాటు పనులకు శుక్రవారం ఆ సమితి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కుతాడి నర్సింహ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బిజిలి కుమార్, కౌన్సిలర్ దేవరాయ కుమార్, భిక్షపతి, పుడత శ్రీరాములు, దేవరాయ నర్సింహ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయడంపై హర్షం



కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : భువనగిరి మున్సిపాలిటీకి టీయూఎఫ్ఐడీసీ నుంచి రెండో విడుత కింద రూ. 17.50 కోట్లు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాణ సంచాలు కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, గోమారి సుధాకర్‌రెడ్డి, జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, గోపాల్, స్వామి, రమేష్, జంగయ్య, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, కటుకం స్వామి, వెంకటేశం, శ్రీశైలం, బాలరాజు, అశోక్, నర్సింగరావు, బాలరాజు, వెంకటేశం, మాజీ సర్పంచ్ సిద్దిరాములు, రామిండ్ల నరేందర్ పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు అండగా ప్రభుత్వం



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

భువనగిరి: పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండలంలోని 75 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట, యాదగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కేపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ వైద్యుడు, రోటరీ క్లబ్ తెలంగాణ రీజియన్ సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ డాక్టర్ ఎంపల్లి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దీకొండ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చిత్తర్ల బాలయ్య, బెలిదే అశోక్, సీనియర్ రోటేరియన్లు ధీకొండ జోగయ్య, సుధీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభ

మోటకొండూర్ : పాత మోటకొండూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ ద్వారా 40మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, గ్రామసర్పంచ్ వడ్డెబోయిన్ శ్రీలత, పన్నాల బాయమ్మ, మేరిసింహరాయలు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి కావ్యకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమకూర్చిన రూ. 50వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో శివాజీ, నర్సింహ, లింగస్వామి, రఘు, జవహర్, వెంకటేశం, లక్ష్మీనారాయణ, జంగయ్య, శంకర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని రుస్తాపూర్‌కు చెందిన కుందారపు వీరాచారి ఇటీవల మృతి చెందాడు. అతడి స్నేహితులు రూ.50వేలు సమకూర్చి శుక్రవారం మృతుడి భార్య నవనీతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమాల మాధవరెడ్డి, పెంట చంద్రమౌళి, ముద్దం దయాకర్ రెడ్డి, కురుమిండ్ల సురేందర్ గౌడ్, దేశెట్టి సంజీవ, జాగిలపురం బాల్‌రాజ్, రేఖల రజిని, కుమార్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 13న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన హైవే దిగ్బంధనం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల శివ, సందె కార్తీక్, నల్ల చంద్రస్వామి, జంగయ్య, బోయ లింగస్వామి, శంకర్, రామచంద్రయ్య, అర్జున్, నర్సింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీఉమామహేశ్వర శివాలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఎస్ఐ యుగంధర్, ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ పాలకూర్ల యాదయ్య, పాలకూర సతీష్, సాదు వెంకన్న, గిరి, గోపాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వేరోసర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎగ్జామ్‌ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. కంచి హనుమమ్మ–వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు శంకరయ్య, దనేందర్‌లు వాటిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్, కంచి శంకరయ్య, నోముల యాదగిరి, ఎర్ర నరేష్, భిక్షపతి, లింగస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

తుర్కపల్లి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శివస్వాములు ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పెండెం నర్సింహులు, బండారి చంద్రమౌళి, శంకర్, బాలు, రవీందర్ పాల్గొన్నారు.

అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన

తుర్కపల్లి : మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.5లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గది నిర్మాణానికి శుక్రవారం జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగారం మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, నరేందర్ రెడ్డి, కొమిరిశెట్టి నర్సింహులు, ఎంపీటీసీ నవీన్ కుమార్, సత్యన్నారాయణ, సీస భరత్ గౌడ్, ఇన్నారెడ్డి, కృష్ణ, కర్ణాకర్, శ్రీలత, మధుసూదన్ రెడ్డి, చంద్రం, రాజు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులకు..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పీర్ల కొట్టం ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, లక్ష్మారెడ్డి , మల్లేశం గౌడ్, గోవర్ధన్, సత్తయ్య, మల్లేశం, వెంకన్న, సుల్తాన్ పురుషోత్తం, పాశం అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

వలిగొండ : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని సమాజ సేవకుడు, కళాకారుడు పెండెం కృష్ణకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాలకు శుక్రవారం స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలు, ఆట వస్తువులు, బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కనకదుర్గ, ఉపాధ్యాయులు సైదారెడ్డి, గోపి, స్వామి, హేమలత, అరుంధతి, వెంకటేశ్, శ్రీనివాస్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండలంలోని దండుమల్కాపురం గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ ఎలువర్తి యాదగిరి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.